శబరిమలకు ప్రత్యేక రైళ్లు నడపాలి

విశాలాంధ్ర-శ్రీకాకుళం : ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన వేలాది మంది భక్తులు ఏటా అత్యంత నియమ నిష్టలతో చేపట్టే అయ్యప్ప దీక్షలను దృష్టిలో పెట్టుకుని శబరిమలకు ప్రత్యేక రైళ్లు నడపాలని శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు కోరారు. ఈమేరకు తూర్పుకోస్తా రైల్వే వాల్తేర్ డివిజనల్ మేనేజర్ సౌరభ్ ప్రసాద్ కు బుధవారం లేఖ రాశారు. 41 రోజులు భక్తిశ్రద్ధలతో పూజలు చేసే దీక్షాధరులు ఇరుముడితో శబరిమలేశుని దర్శించుకునేందుకు వెళ్తుంటారని గుర్తు చేశారు. ధార్మికతలో ఎంతో ప్రత్యేకత ఉన్న ఈయాత్రకు సరిపడ రైళ్లు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికే దీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో, నవంబర్ 15 నుంచి సంక్రాంతి వరకు ఎర్నాకులం /కొల్లం మధ్య ప్రత్యేక రైళ్లు నడపాలని పేర్కొన్నారు.

త్వరితగతిన ప్రారంభించాలి... రైల్వే శాఖ ఇటీవల ప్రకటించిన విశాఖ-వారణాసి (18311 /18312) ఎక్స్‌ప్రెస్ రైలు సేవలను వీలయినంత త్వరగా ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని విన్నవించారు. అలాగే.. ఈ రైలుకు "కాశీ అన్నపూర్ణ ఎక్స్‌ప్రెస్‌గా నామకరణం చేయాలని సూచించారు. దీని కారణంగా భక్తులు సులభంగా రైలును గుర్తించడంతో పాటు ఆధ్యాత్మికత భావన సైతం నెలకొంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

సంక్షేమ స్టాంపు నిధి రుసుం పెంపు ఉపసంహరించుకోవాలి

జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ని సూర్యారావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : సంక్షేమ స్టాంపు నిధి రుసుం పెంపు ఉపసంహరించు కోవాలని, లేని పక్షంలో న్యాయవాదుల సంక్షేమం విషయంలో రాజీలేని పోరాటం చేస్తామని జిల్లాలోని బార్ అసోసియేషన్‌ల న్యాయవాదుల ప్రతినిధులు ముక్తకంఠంతో నినదించారు. జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు, న్యాయశ్రీ అవార్డు గ్రహీత ఎన్ని సూర్యారావు ఆధ్వర్యాన బుధవారం జిల్లాలోని బార్ అసోసియేషన్‌ల న్యాయవాద ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ సంక్షేమ నిధి స్టాంపు రుసుం పెంపును వ్యతిరేకించారు. ప్రస్తుతం న్యాయవాదు లకు ఆపద సమయంలో చెల్లిస్తున్న రూ.4లక్షలను కనీసం రూ.20 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తాన్ని పెంచకుండా ఒక్క సంక్షేమ నిధి స్టాంపు రుసుము పెంపు సరికాదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో న్యాయవాదులు విధులు బహిష్కరించి ఉద్యమాలు చేస్తున్నారన్నారు. సంక్షేమ నిధి స్టాంపు రుసుము పెంపుతో పాటు న్యాయవాదులకు ఇస్తున్న ఆపత్కాల పరిహారాన్ని పెంచాలని కోరారు. సంక్షేమ నిధి స్టాంపు రుసుము పెంపు న్యాయవాదులకు ఆర్థిక భారంగా బారుతుందన్నారు. అలాగే రాష్ట్ర బార్ కౌన్సిల్ లావాదేవీలను ఎప్పటికప్పుడు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులకు తెలపాలని డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ గేదెల వాసుదేవరావు మాట్లాడుతూ వివిధ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సూచన లను, డిమాండ్‌ను ఈ నెల 21న జరగనున్న రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్‌తో నిర్వహించిన సమావేశంలో చర్చిస్తానన్నారు. ఈ సమావేశంలో టెక్కలి బార్ అసోసియేషన్ అధ్యక్షులు వివేకానంద, కోట బొమ్మాళి అధ్యక్షులు డి.నర్సింహమూర్తి, ఆమదాల వలస అధ్యక్షులు కె.విజయలక్ష్మీ, పాలకొండ అధ్యక్షులు టి.సత్యంనాయుడు, రాజాం బార్ కార్యదర్శి రవి, శ్రీకాకుళం బార్ అసోసియేషన్ ప్రతినిధులు పొన్నాడ రాము, గంగుల భాస్కరరావు, హరిప్రియ, ఎ లక్ష్మీనారాయణ, భవానీప్రసాద్, సీనియర్ న్యాయ వాదులు బి ఫల్గుణరావు, కె. వానకష్ణచంద్, కూన అన్నంనాయుడు, సనపల హరి పాల్గొన్నారు.

రోగులకు వైద్యసేవలందించేందుకే జగనన్న ఆరోగ్య సురక్ష : మంత్రి డా.సీదిరి

విశాలాంధ్ర-పలాస: రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశ పెట్టి నేరుగా రోగుల వద్దకే వైద్యసేవలు అందించడం జరుగుతుందని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. బుధవారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 24వ వార్డులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు ఉచితంగా వైద్య సేవలందించి మందులు పంపిణీ చేయాలన్న ఉద్దేశంతో ప్రతి సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని, కోట్లాది మంది రోగులకు వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. అనంతరం వైద్యులు రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, వైస్‌చైర్మన్ బొర బుజ్జి, పట్టణాధ్యక్షులు సనపల సింహాచలం, కౌన్సిలర్ బల్ల శ్రీను, కోఆప్షన్ సభ్యులు కోణంకి శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు పోతనపల్లి హరి, మార్పు యుగంధర్, త్యాడి, మున్సిపల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కాశీబుగ్గ : మండలంలో అమలకుడియా గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో పిఏసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు (చిట్టి), ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయిక్రిష్ణ, సర్పంచ్ కొర్ల శిరీషా, కొర్ల మురళీక్రిష్ణ చౌదరి, మండల సచివాలయ కన్వీనరు దువ్వాడ రవికుమార్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు

కొర్ల సంతోష్‌కుమార్, కొల్లి ప్రకాశ్, పి.ముకుంద్, బి.దుర్యోధన, ఎంపిడివో ఎన్.రమేష్‌నాయుడు, తహశీల్దార్ మధుసూధనరావు, మండల విస్తీరణాధికారి మెట్ట వైకుంఠరావు, ఐసిడిఎస్ పి.వో డి.శార్వాణి, అధికారులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ఆరోగ్య భద్రత : సంయుక్త కలెక్టర్ ఎం.నవీన్

విశాలాంధ్ర-ఆమదాలవలస: జగనన్న ఆరోగ్య సురక్షతో పేదల ఆరోగ్య భద్రతకు తొలి అడుగుపడిందని జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ అన్నారు. ఈమేరకు మంగళవారం స్థానిక మోనింగివారి వీధి డాక్టర్ వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ఆరోగ్య సురక్ష క్యాంపు శిబిరాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా జె.సి నవీన్ మాట్లాడుతూ ప్రజల కనీస, సాధారణ స్థాయి వైద్య అవసరాలను గుర్తించి తక్షణ వైద్య సేవలు అందించేందుకు సురక్ష దోహదపడుతుందని తెలిపారు. తద్వారా ఆరోగ్య సేవల కల్పనలో ప్రజల సంతృప్తి స్థాయిలను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పరిశీలనలో భాగంగా వాలంటీర్లు, ఆరోగ్య కార్యదర్శులు క్షేత్ర స్థాయిలో ఇంటింటికీ వచ్చారా? ఆరోగ్య పరీక్షలు చేశారా? టోకెన్ ఇచ్చారా? సురక్ష క్యాంపు సమాచారం తెలిపారా? అని శిబి రానికి వచ్చిన ప్రజలను అడిగి తెలుసు కు న్నారు. కార్యక్రమంలో కమిషనరు ఎం.రవి సుధాకర్, తహశీల్దార్ ఎం.గణపతి రావు, ఏఈలు కె.అప్పలనాయుడు, బి.శృజన, నాయకులు బి.కోటేశ్వరరావు, కె.రామకృష్ణ, వార్డు సచివాలయ, మునిసిపల్, మెప్మా, అంగన్వాడీ సిబ్బంది, ప్రత్యేక వైద్య బృందం, పట్టణ ఆరోగ్య కేంద్రం సిబ్బంది, వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

డి.ఎస్. సిలో ఒడియా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి

- అపోట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బృందావన్ దొలాయి

విశాలాంధ్ర-కవిటి: డిఎస్ సిలో ఒడియా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని ఆపోట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బృందావన్ దోలాయి కోరారు. ఈ మేరకు బుధవారం సహాలాలపుట్టుగ జిల్లా పరిషత్ ఒరియా ఉన్నత పాఠశాలలో జరిగిన ఆపోటా ప్రత్యేక సమావేశంలో ఒడియా లింగ్విస్టిక్ మైనార్టి అధ్యక్షుడు సత్యనారాయణ పాఢి పాల్గొని మాట్లాడుతూ డీఎస్సీ ప్రకటన విడుదల చేసేందుకు అన్ని యాజమాన్యం పాఠశాలల్లోని ఉపాధ్యాయ పోస్టుల ఖాళీల వివరాలు ఈ నెల 20లోపు పంపించాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్ ఆదేశాలు జారీచేశారనీ తెలిపారు. కావున గిరిజన సంక్షేమశాఖ అధ్వర్యం లో సోంపేట, కంచిలి, మందస మండలంలో ఒడియా మాధ్యమంలో నడుస్తున్న మూడు గిరిజన సంక్షేమశాఖ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు 8 ప్రాథమిక పాఠశాలలో వివిధ కేటగిరిలో ఖాళీగా ఉన్న 36 ఒడియా ఉపాధ్యాయ పోస్టులు గతంలో జరిగిన డిఎస్‌సి 2012,2014,2018 లలో నోటిపై చేయనందున ఇప్పుడు ఒడియా గిరిజన విద్యార్థులకు బోధించేందుకు సబ్జెక్టు ఉపాధ్యాయులు కొరత ఏర్పడిందని అన్నారు. వచ్చే రెండు సంవత్సరాలలో పనిచేస్తున్న 15 మంది ఒడియా ఉపాధ్యాయులలో 10 మంది ఉపాధ్యాయులు పదవి విరమణ చేసిన తరువాత ఉపాధ్యాయుల కొరత విద్య బోధన పై తీవ్రంగా ప్రభావం పడుతుందని కావున రాబోయే డి ఎస్ సి లో ఖాళీగా ఉన్న ఎస్.జి.టి 16 పోస్టులు, స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ 4 పోస్టులు, ఫిజిక్స్ 3 పోస్టులు,బయోలాజి 3 పోస్టులు,సోసల్ 1 పోస్టు, ఇంగ్లీషు 3 పోస్టులు, తెలుగు 2 పోస్టులు,ఫిజికల్ ఎడ్యుకేషన్1 పోస్టు పీఇటి 1 పోస్టు లాంగ్వేజ్ పండిట్ ఒడియా, తెలుగు ఒకటి చొప్పున 36 పోస్టులు భర్తీ చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఇదే విషయంపై ఐటిడిఎ ప్రాజెక్టు అధికారికి సవివరంగా వినతిపత్రం ఇప్పటికే అందజేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోసియేషన్ (ఆపోటా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జిల్లాలోగల ప్రభుత్వ,జిల్లా పరిషత్ యాజమాన్యం ఒడియా మీడియం ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత వలన విద్యార్థుల విద్యాబోధనపై తీవ్రంగా ప్రభావం పడుతుంది. విద్యార్థులకు నాణ్యమైన,మెరుగైన విద్యా అందించుటలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు నెరవేర్చుటలో అటంకం కలుగుతుందని తెలిపారు.ఉన్నత పాఠశాలల్లో మ్యాథ్స్, ఫిజిక్స్, బయోలాజికల్ సైన్స్,సొసల్ స్టడిస్ లాంటి ముఖ్యమైన సబ్జెక్టు టీచర్స్ లేక విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారనీ తెలిపారు.దీనికి కారణం గత 5 డి.ఎస్.సి. లలో నొటిపై అయిన బిసిసి, బిసిఈ, కేటగిరీ పోస్టులు అభ్యర్థులు లేక భర్తీ కాలేదు అన్నారు. దీనివలన సబ్జెక్టు టీచర్స్ కొరత ఏర్పడింద నీ ప్రస్తుతం జిల్లాలో జరిగిన టీచర్స్ వర్క్ అడ్జెస్ట్మెంట్ ప్రక్రియలో కూడ సబ్జెక్టు ఉపాధ్యాయుల సర్దుబాటు జరగలేదని అన్నారు. బిసిసి, బిసి ఈ కేటగిరీలో అభ్యర్థులు లేక భర్తీ కాని పోస్టులు ఎస్. జి.టీ 8 పోస్టులు, స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్-5 పోస్టులు, ఫిజిక్స్-5 పోస్టులు, బయోలాజి-8 పోస్టులు, సోషల్-2 పోస్టులు ఉన్నది.విటిని జనరల్ కేటగిరీగా మార్చి భర్తీ చేయాలని అలాగే పదోన్నతి మరియు పదవి విరమణ వలన ఖాళీ ఏర్పడిన ఎస్.జి.టి.-56 పోస్టులు, మ్యాథ్స్-3, ఫిజిక్స్-2, బయోలాజి-2, సోసల్-6, స్పెషల్ ఎడ్యుకేషన్-1 పోస్టులు డి.ఎస్.సి. ద్వారా భర్తీ చేయుటకు జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోసియేషన్ (ఆపోటా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బృందావన్ దోళాయి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఒడియా డిఐ దుర్గాప్రసాద్ చౌధురీ, ఆపోటా మండల శాఖ అధ్యక్షుడు బెసి క్రిష్ణమూర్తి, సంయుక్త కార్యదర్శి రామహరి పాఢీ, ప్రమోద్ కుమార్ పాఢి, త్రిలోచన పొల్లాయి, ఒడియా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చంద్రమోహన్‌కు జనసైనికుల ఘన స్వాగతం

విశాలాంధ్ర-రణస్థలం : జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన పిషిని చంద్రమోహన్ తొలిసారిగా బుధవారం సాయంత్రం శ్రీకాకుళం జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా ముఖ ద్వారమైన పైడిభీమవరంలో ఆయనకు జనసేన పార్టీ మండల నాయుకులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఆయనకు అభినందనలు తెలియజేసి పుష్ప గుచ్ఛాని అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం మండల కేంద్రమైన రణస్థలం వరకు భారీ బైక్ ర్యాలను నిర్వహించి సభ స్తలివరకు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సభలో చంద్రమోహన్ మాట్లాడుతూ జనసేన పార్టీని పరుష్టంగా తయారు చేసేంతవరకు అవిశ్రాంతంగా పని చేస్తానని అన్నారు. తనకు ఇంతటి అవకాశాన్ని కల్పించిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

టీడీపీ మృతుల కుటుంబాలను 'కూన రవి' పరామర్శ

విశాలాంధ్ర - పొందూరు : తెలుగు దేశం పార్టీ అభివృద్ధి కి త్యాగాలు చేసిన పార్టీ అభిమానులు ఇటీవల మృతిచెందిన సానుభూతిపారుల కుటుంబాలను జిల్లా టీడీపీ అధ్యక్షులు కూన రవికుమార్ బుధవారం పరామర్శించారు. మండలంలోని కొంచాడ, రాపాక, పిల్లలవలస, మొదలవలస, సింగూరు గ్రామ మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబ పెద్ద దిక్కును కోల్పోవడం దురదృష్టంగా భావించారు. మనస్సు నిబ్బరంచేసుకొని మృతుల ఆశయానికి అనుగుణంగా కుటుంబాన్ని నెట్టువేసుకురావాలని బుజంతట్టి ధైర్యాన్ని కలిపించారు. ఈ కార్యక్రమంలోజిల్లా తెలుగు యువత జనరల్ సెక్రటరీ బలగ శంకర్ భాస్కర్,కొంచాడ వెంకటరమణ, బుజ్జి, కొంచాడ మనోహరరావు లతోపాటు పలువురు దేశంకార్యకర్తలు పాల్గొన్నారు.

రైలు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-సోంపేట : బారువ, సోంపేట రైల్వేస్టేషన్‌ల మధ్య బిరుసు వాడ కాలనీ సమీపంలో సుమారు 55 నుంచ 60 ఏళ్ల మధ్య వయస్సుగల గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని రైల్వే ట్రాక్ పక్కన కనుగొన్నట్లు పలాస ఆర్‌పిఎఫ్ ఎస్సై షేక్ షరీఫ్ తెలిపారు. ఛామనచాయ వర్ణం కలిగిన వ్యక్తి లుంగి, తెల్లటి బనియన్ ధరించి తలకు గ్రీన్ తువ్వాలు చుట్టబడి ఉన్నట్లు తెలిపారు. తలకు, శరీరానికి అక్కడక్కడ గాయాలైనట్లు గుర్తించారు. రైలు ఢీకొనడం వలన ఈ ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నట్లు పేర్కొన్నారు. దర్యాప్తు నిమిత్తం మృతదేహాన్ని పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పేర్కొన్నారు. సంబంధీకులు ఎవరైనా గుర్తించిన వెంటనే పలాస రైల్వే పోలీసులను సంప్రదించాలని కోరారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన పేడాడ పరమేశ్వరరావు

విశాలాంధ్ర-అరసవల్లి: జిల్లా నూతన డిసిసి అధ్యక్షులు పేడాడ పరమేశ్వర రావు, అలాగే పిసిసి ప్రధాన కార్యదర్శులు సనపల అన్నాజీరావు, పైడి నాగభూషణరావు లు బుధవారం పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజుని అలాగే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోచారెడ్డి రాకేష్‌ని విజయవాడలో ఆంధ్ర రత్నభవన్‌లో మర్యాద పూర్వకంగా కలిసి తమ కృతజ్ఞతలు తెలియ జేశారు. వీరితో పాటు కాంగ్రెస్ సేవాదళ్ సీనియర్ నాయకులు బమ్మిడి గంగాధర్‌లు కలిసిన వారిలో వున్నారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని, అన్నివర్గాల వారిని కలుపుకొని పనిచేయాలని వారిని కోరారు.

శ్మశానవాటికకు దారేది?



విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: పెద్దబొడ్డపాడు పంచాయతీ సీతాపురంలో నివసిస్తున్న విశ్వబ్రాహ్మణ కుటుంబాలకు సంబంధించిన శ్మశాన వాటికకు రహదారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామానికి చెందిన బెండి మహాలక్ష్మి బుధవారం మృతిచెందారు. మృతదేహాన్ని శ్మశానవాటికకు తరలించడానికి పొలం గట్లు వెంబడి సుమారు అర కిలోమీటరు నడుచుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం వర్షాలు లేకపోవడం, వంశధార నీరు రాకపోవడంతో పంటలు లేక పొలం గట్లు పొడిగానే ఉన్నాయి. పంటలు ఉంటే బురదలో ఇబ్బందులు పడాల్సి ఉంటుందని విశ్వబ్రాహ్మణ కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. పెద్దబొడ్డపాడు రామసాగరం మిగులు జలాలను మళ్లించే కాలువ ఆక్రమణలకు గురైంది. ఈఆక్రమణలు తొలగించి విశ్వబ్రాహ్మణ శ్మశానవాటికకు రహదారి సౌకర్యం, తాగునీటి వసతి కల్పించాలని వారు కోరుతున్నారు.

రబీ, పలు పంటల సాగుపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-ఆమదాలవలస: మండలంలో ప్రకృతి వ్యవసాయ విభాగంలో భాగంగా కొత్తవలస, జి.కె.వలస గ్రామాలలో సిబ్బంది ప్రకృతి వ్యవసాయంలో రబీ సీజన్‌లో పలు పంటలు విధానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది నక్క చిరంజీవి మాట్లాడుతూ వరి పంట తరువాత వేసుకొనే అపరాలు పంటలో అంతర పంటలు సాగు పద్ధతి చేసుకోవాలని దీనివలన కొంత అదనపు ఆదాయం వస్తుందని తెలిపారు. అలాగే క్షేత్ర స్థాయిలో అంతర పంటలు మరియు బహుళ పంటలు గురించి మా సిబ్బంది రైతులకి తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తిరుపతి, లక్ష్మి, కృష్ణవేణి, జానకిరామ్ పాల్గొన్నారు.

దేవి ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే బగ్గు

విశాలాంధ్ర-పోలాకి : మండలంలో గల గుప్పడిపేట గ్రామంలో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేశిన శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి ఉత్సవాలులో మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొన్నారు. బుధవారం గుప్పుడిపేటలో ఏటా నిర్వహించే శరన్నవరాత్రులను చాలా ఆసక్తిగా తిలకించారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరి భాస్కరరావు మండల తెలుగుదేశం పార్టీ మహిళా నాయుకురాలు లబ్బ ధనలక్ష్మి పలువురు దీక్ష పరులు పాల్గున్నారు.

విద్యార్థులు విజయం కోసం ఆలోచించాలి

మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర-పలాస : విద్యార్థులు ఎల్లప్పుడూ విజయం కోసం ఆలోచిస్తూ చదివేందుకు కృషి చేయాలని రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. బుధవారం పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి డా. అప్పలరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు అభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి సుందరంగా తయారు చేయడంతో కార్పోరేట్ కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ కళాశాలలు రూపు దిద్దుకోవడం జరిగిందన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదవడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చానన్నారు. అనంతరం విద్యార్థులు నృత్యాలు చేశారు. ముందుగా మంత్రి సీదిరి అప్పలరాజుకు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గోవిందమ్మ , స్థానిక వార్డు ఇంఛార్జ్ తూముల శ్రీనివాసరావు,పట్టణ అధ్యక్షులు సనపల సింహాచలం, యువజన నాయకులు పోతనపల్లి హరిప్రసాద్, ఇంటర్ కాలేజి ప్రిన్సిపల్ మోహన్ రావు,కో ఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్ కుమార్, రోణంకి శ్రీనివాసరావు, కో ఆప్షన్ ప్రతినిధి సురేంద్ర నారాయణ త్యాడీ, యుగంధర్, బల్లా శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

ఎండిపోతున్న పొలానికి నీరు పెడుతూ రైతు మృతి

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం మూలపేట పంచాయతీ సంధిపేట గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే సందిపేట గ్రామానికి చెందిన పలువురు రైతులు పొలాలకు నీరు వంశధార నీరు అందకపోవడంతో, తీవ్రమైన ఎండలకు ఎండిపోతున్న వారిచేలు కాపాడేందుకు ఆయిల్ ఇంజిన్ మోటార్ల ద్వారా పంటను కాపాడుకోవాలని మంగళవారం సమావేశమై నిర్ణయం కొచ్చారు. ఇందులో భాగంగా అదే గ్రామానికి చెందిన రైతు బొంగు సింహాచలం (63) తన పొలం నీరు లేక ఎండిపోతుందని బుధవారం మధ్యాహ్నం మోటార్ ఇంజన్‌తో పొలానికి నీరుపెట్టేందుకు వెళ్లాడు. ఇంజన్‌తో నీరు తోడుతుండగానే ఎండ తీవ్రత అధికంగా ఉండడం వలన అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. సమాచారం తెలుసుకున్న తోటి రైతులు వెళ్లి చూసేసరికే ప్రాణాలు కోల్పోయాడు. సాగునీటి కోసం వెళ్లిన రైతు ప్రాణాలు కోల్పోవడంతో, సంధిపేట గ్రామంలో విషాదం నెలకొంది. మృతునికి కుమారుడు డిల్లేశ్వరరావు, కోడలు వసంతకుమారి ఇద్దరు మనుమలు ఉన్నారు. వర్షాలు లేకపోవడం వంశధార నీరు రాకపోవడంతో ఇటువంటి సంఘటన చోటు చేసుకుందని, ప్రభుత్వం ఇప్పటికైనా వంశధార కాల ద్వారా నీటిని తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.

జగనన్న సురక్ష సద్వినియోగం చేసుకోవాలి

వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర-నరసన్నపేట: రాష్ట్ర ముఖ్యమంత్రి, వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని, ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైసిపి జిల్లా అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. బుధవారం మండలంలో మడపాం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఉచిత వైద్య పరీక్షలు, వైద్యం, మందులు పంపిణీ చేయటం జరుగుతుందని తెలిపారు. వైద్యాన్ని మన ఇంటి ముంగిటకు నేరుగా తీసుకువచ్చే ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి, జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందని అన్నారు. ఈ జగనన్న సురక్ష కార్యక్రమంలో సుమారు 63రకాల వైద్య పరీక్షలు, 112రకాల మందులు ప్రజలకు పంపిణీ చేయటం జరుగుతుందని, అలాగే అత్యవసర పరిస్థితుల్లో అవసరానికి ఒక అంబులెన్స్ కూడా అందుబాటులో ఏర్పాటు చేసారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్, రాపర్తి ఎరుకువాడు, ఎంపిపి, ఆరంగి మురళీధర్, ఎంపిటిసి, రువ్వ వాసుదేవరావు, వైసిపి ప్రతినిధులు, డా.ముద్దాడ బాలభూపాలనాయుడు, జాయి శేషు, సతివాడ రామినాయుడు, బొబ్బాది ఈశ్వరరావు, చింతు రాజన్న, ఎంపిడివో, బొడ్డేపల్లి మధుసూధనరావు, విఆర్వో, మారెల్ల అప్పలనాయుడు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బెహరా మనోవికాస కేంద్రంలో అల్పాహార వితరణ

జిల్ ఫౌండేషన్ సేవలు కొనసాగాలి : కొంక్యాన

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: స్థానిక బెహరామనోవికాస కేంద్రంలో జిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం అల్పాహార వితరణ జరిగింది. ఇందులో భాగంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న శ్రీకాకుళం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొంక్యాన వేణుగోపాల్ మాట్లాడుతూ జిల్ ఫౌండేషన్ ద్వారా జాడ సాయి, సేవలు ఇలాగే కొనసాగాలని, బుధవారం తన జన్మదినం సందర్భంగా మనోవికాస కేంద్రంలో ఉన్న సుమారు ఎనభై మంది పిల్లలకు అల్పాహారం అందించటం హర్షణీయమని అన్నారు. పలు స్వచ్ఛంద సంస్థ సభ్యులను కలుపుకుంటూ నిత్యం సేవలు చెయ్యటం గొప్ప విషయమన్నారు. అలాగే మనోవికాసకేంద్ర పిల్లలకు సేవలు చేస్తున్న శ్యామలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మనోవికాస కేంద్ర నిర్వాహకులు శ్యామల, జేసిఐ ప్రెసిడెంట్ మని శర్మ, మదర్స్ లవ్ ఫౌండర్ సుప్రజ రౌత్, పక్కి, వేణు, ఉర్లం. శివతేజ, బమ్మిడి వేణు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతులుగా ఉండాలి : ఎమ్మెల్సీ నర్తు

విశాలాంధ్ర-కవిటి : ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతంగా ఉండాలన్న ధ్యేయంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆ దశగా ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోగల డీజీ పుట్టుగ గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యవంతంగా ఉండేలా చేసే కార్యక్రమానికి సంబంధించి ప్రజా ఆరోగ్యం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న మందులను ప్రజలుసద్వినియోగం చేసుకోవాలన్నారు.అనంతరం వైద్యులతో మాట్లాడారు.అంగన్వాడీలు ఏర్పాటు చేసిన పౌష్టికాహారాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్,స్థానిక సర్పంచ్ బి కిరణ్‌కుమారి జయప్రకాష్, ఎంపీటీసీ సభ్యులు పూర్ణచంద్రుడు, ఎఎంసి వైస్ చైర్మన్ నీలయ్య, జగదీష్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తప్పు చేస్తే శిక్ష తప్పదు : ధర్మాన

విశాలాంధ్ర-జలుమూరు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశంకు అధ్యక్షులుగా ఎంపీపీ వాన గోపి నిర్వహించారు. ఈ సమావేశంకు ప్రత్యేక ఆహ్వానితులుగా ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు పాల్గొన్నారు. మండల పరిషత్ పరిధిలో అమలు కాబడుతున్న అభివృద్ధిపై 22 శాఖలపై సమీక్ష జరపకుండా కేవలం సగం శాఖలకే సమీక్ష పరిమితం అయిపోయింది. ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు మాట్లాడుతూ అధికారులు, ప్రజలతో సమన్వయంతో పని చేయాలని తెలిపారు. తప్పు చేస్తే ఎంతటి వారికైనా శిక్ష తప్పదని అన్నారు. సమావేశంనకు హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎంపీపీ వాన గోపి, ఎంపీడీఓ ఎల్.వి. అప్పారావుకు తెలిపారు. విద్యుచ్ఛక్తికి సంబంధించి ఎఇ వారణాశి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ. కొత్త సర్వీసులు పెట్టేవారు మీసేవలు వద్దకు కాకుండా సచివాలయం వద్దనే అప్లై చేసుకోవాలని తెలిపారు. ఈ ప్రభుత్వంలో అందరికీ పథకాలు అందే విధంగా అధికారులు కృషి చేయాలని ఎంపీపీ వానగోపి తెలిపారు. మాజీ ఎంపిపి బగ్గు రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి సచివాలయంను ఎంపీడీఓ తప్పనిసరిగా విజిట్ చేస్తే పనులు త్వరితముగా పూర్తి అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, డోల నాగరత్నం, ఎంపీటీసీ, సర్పంచ్‌లతో పాటు అధికారులు డిటి శ్రీనివాసరావు, ఆర్ డబ్ల్యుజెఇ చైతన్య, ఎపిఎం శ్రీనివాసరావు, ఎపిఓ సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి మయం... కాశీబుగ్గ రిజిస్ట్రార్ కార్యాలయం

విశాలాంధ్ర-పలాస: వైఎస్ఆర్ ప్రభుత్వంలో అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా ఉద్యోగులు పని చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రకటనలు చేస్తుంటే మరో వైపు ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వ లక్ష్యాలు పెంచినట్లు అధికారులు ప్రతీ ఏడాది మామూళ్ల శాతం పెంచుకుపోతున్నారు. పలాస నియోజకవర్గంలో అత్యధిక మామూళ్లు చేస్తున్న కార్యాలయాల్లో కాశీబుగ్గ రిజిస్ట్రేషన్ల కార్యాలయం ముందు వరుసలో ఉందని ప్రజలు బాహాటంగా చెబుతున్నారు. వివాహామైనా.. నివాస ఇంటి స్థలమైనా.. కాశీబుగ్గ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఏది రిజిస్ట్రేషన్ జరగాలన్నా లంచాలు ఇవ్వనిదే పని పూర్తి కాదని స్థానికంగా జరిగిన కొన్ని సంఘటనలు రుజువు చేస్తున్నాయి. పలాస మండలానికి చెందిన నూతన జంట వివాహ రిజిస్ట్రేషన్ కోసం పలాస సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్తే 2వేల రూపాయలు ఇవ్వాలంటూ బాహాటంగా ముక్కుపిండి సబ్ రిజిస్ట్రార్ నేరుగా వసూలు చేసినట్లు సమాచారం. లంచాలు ఇవ్వలేమని ఎవరైనా చెబితే రిజిస్ట్రేషన్ సంబంధించి అన్ని దృవపత్రాలు సక్రమంగా ఉన్నప్పటికీ కొర్రీలు పెట్టడం సంబంధిత అధికారికి పరిపాటిగా మారిందని స్థానికులు వాపోతున్నారు. వివాహ రిజిస్ట్రేషన్‌కు 2వేలు కాగా ఇసికి 400, రిజిస్ట్రేషన్ ధర 15శాతం ఇలా ఒక్కొక్కదానికి ఒక్కో ధర నిర్ణయించి అధికారికంగా వసూళ్లు చేస్తూ తన లంచావతారాన్ని ప్రజలకు చూపిస్తున్నారని వ్యాపారులు సైతం ఆశ్చర్యపోతున్నారు. గతంలో సబ్ రిజిస్ట్రారుగా పని చేసిన ఒకరు తన చాంబరుకు సమానంగా ఇక్కడ లంచాలు తీసుకోబడదు అని బోర్డు పెడితే ఇటీవల బదిలీపై వచ్చిన ఈ సబ్ రిజిస్ట్రారు లంచాలు ఇక్కడ తీసుకోబడతాయని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ప్రజలకు తన చర్యలు ద్వారా సంకేతాలు ఇస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ సొంత భూముల్లోని ప్లాట్లు అమ్మకానికి రియల్ వ్యాపారానికి అధికారికంగా అనుమతులు తీసుకోకుండానే దర్జాగా ప్లాట్లు అమ్ముకొని కోట్లాది రూపాయలు అక్రమంగా ఆర్జిస్తున్నారు. ఈ రియల్ చీకటి వ్యాపారానికి సబ్ రిజిస్ట్రారు కార్యాలయం వేదికగా ఉంది. పలాసలో వరద కాలువకు ఆక్రమించి ప్రభుత్వ భూములను సైతం జిరాయితీలో కలిపి అమ్మకాలు సాగించిన వ్యవహారంలో కోట్లాది రూపాయలు చేతులు మారాయి. ప్రధానంగా సూదికొండ ప్రాంతంలో ఈ తంతు ఎక్కువగా సాగుతుంది. రిజిస్ట్రేషన్ చేస్తున్న స్థలాలు ప్రభుత్వ ధరలకు, మార్కెట్ ధరలకు మధ్య ఉన్న ధర వ్యత్యాసానికి బ్యాంక్ చలానా ఆధారంగా తమ పర్సంటేజీలు ఇవ్వాలంటూ ఇటీవల నూతన దోపిడీ విధానాన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఒక పాలసీ విధానాన్ని తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. సబ్ రిజిస్ట్రారు కార్యాలయాలకు మధ్యవర్తులకు భారీగా లంచాలు చెల్లించి నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్లు అమ్మకాలు చేసి రిజిస్ట్రేసన్లు చేస్తున్నారు. అమ్మకాలు కొనుగోలు చేస్తున్న భూములకు సంబంధించి దృవ పత్రాలు లేకున్నా డి పట్టాలైనా, వివాదస్పదంలో

ఉన్నటువంటి వాటి రిజిస్ట్రేషన్‌లకు భారీ స్థాయిలో ముడుపులు ఇవ్వాల్సిందే మరి. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి మొగిలిపాడు, తాళభద్ర, పద్మనాభపురం తదితర ప్రాంతాల్లో కోట్లాది రూపాయలు రియల్ ఎస్టేట్ వ్యాపారం సాగుతోంది. అనేక మంది రియల్ ఎస్టేట్ వ్యాపారాలు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలకు భిన్నంగా వ్యాపారం సాగిస్తూ అనుమతులు లేనప్పటికీ ప్లాట్లు విక్రయాలు జరిపి సబ్ రిజిస్ట్రారు కార్యాలయాలో రిజిస్ట్రేషన్లు జరిపిస్తున్నారు. కాశీబుగ్గ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న వసూళ్ల పర్వంపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని, కార్యాలయంలో జరుగుతున్న అవినీతి, అక్రమాల భాగోతాలపై అడ్డుకట్ట వేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

గ్రంథాలయంలో విద్యార్థులకు పుస్తకపఠనం కార్యక్రమం

విశాలాంధ్ర-రణస్థలం: శాఖా గ్రంథాలయంలో దసరా సెలవుల్లో శిక్షణా తరగతుల్లో భాగంగా ముందుగా దినపత్రికల పఠనం కథలను చదివించడం జరిగింది. శిక్షణా తరగతుల్లో భాగంగా బుధవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. బి. కుమార్ రాజు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి విద్యార్థులతో మాట్లాడుతూ గ్రంథాలయానికి తరచూ వచ్చి గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంచుకోవాలని తెలియజేశారు. తదనంతరం గ్రంథాలయపు వార్షిక తనిఖీ చేశారు. ఇందులో భాగంగా గ్రంథాలయంలో ఉన్న రిజిస్టర్లు అన్ని సక్రమంగా నిర్వహిస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ధరావత్తుదారులను పెంచాలని మన గ్రంథాలయ పన్ను బకాయిలను వసూలు చేయాలని, దానికి తగిన కృషి చేయాలని సూచించారు.

జ్ఞాన వృక్షం ప్రతిష్టాపన

విశాలాంధ్ర-నరసన్నపేట : మండలంలో పారశిల్లి పంచాయితీ రెల్లివలస గ్రామంలో బుధవారం శ్రీ సత్యసాయి బాబా భక్తులు జ్ఞాన వృక్షాన్ని ప్రతిష్ట చేశారు. గ్రామానికి చెందిన పిల్లల కోటేశ్వరరావు(కోటి) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన శ్రీ సత్యసాయి బాబా భక్తులు అనంతపురం జిల్లా పుట్టపర్తి నుండి ఈ జ్ఞాన వృక్షాన్ని తీసుకువచ్చి, మంగళవాయిద్యాలు మధ్య సాయి భజనలు చేస్తూ, ఈ వృక్షాన్ని నాటారు. అనంతరం గ్రామానికి చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, జ్ఞాన వృక్షానికి పసుపునీళు (ముగ్రాటలు) సమర్పించి, పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి వటవృక్షం జిల్లా ఇంఛార్జ్, ఆర్.రమణమూర్తి, పడాల ప్రసాదరావు, నరసన్నపేట జోనల్ ఇంఛార్జ్, వి.వి.ఎస్.ఎన్.మూర్తి, జిల్లా ఆధ్యాత్మిక కోఆర్డినేటర్, వి.లక్ష్మణమూర్తి, శ్రీకాకుళం జిల్లా రిమ్స్ ఇంఛార్జ్, కొమనాపల్లి రమణ, పారశిల్లి, రెల్లివలస గ్రామస్థులు పాల్గొన్నారు.

బిజెపి జిల్లా కార్యదర్శిగా వంశీ

విశాలాంధ్ర-సోంపేట : భారతీయ జనతాపార్టీ జిల్లా కార్యదర్శిగా సోంపేటకు చెందిన బీన వంశీ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా పార్టీ అధ్యక్షుని నుంచి ఆదేశాలు అందినట్లు బుధవారం తెలిపారు. వంశీ నియామకం పట్ల స్థానిక బిజెపి కార్యకర్తలు హర్షం ప్రకటించారు. గతంలోను వంశీ బిజెపిలో పలు క్రియాశీలక పదవులు చేపట్టారు.

కొర్లాంలో బాబుతో మేము

విశాలాంధ్ర-సోంపేట : ఈ మండలం కొర్లాం గ్రామంలో బుధవారం బాబుతో మేము కార్యక్రమాన్ని టీడీపీ నేతలు చేపట్టారు. రాష్ట్ర కార్యదర్శి సూరాడ చంద్రమోహన్ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ ప్రతినిధి రాంబుడ్డి గణపతి నేతృత్వంలో ఈ కార్యక్రమం చేపట్టి పలువురు మాట్లాడారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేపట్టి రానున్న ఎన్నికల్లో విజయానికి చేరువలో ఉన్న తెలుగుదేశం పార్టీని ఇరకాటంలో పెట్టే కుట్రతో అధికార పార్టీ పార్టీ అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసిందని అన్నారు. బాబు నిర్దోషి అని త్వరలోనే కడిగిన ముత్యంలా ఆయన బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

చిరస్మరణీయులు సత్యం మాస్టారు

విశాలాంధ్ర-మందస : జీవితాంతం ప్రజల కోసం పని చేసిన కొల్లి సత్యనారాయణ (సత్యం మాస్టార్) చిరస్మరణీయులని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి తులసీదాస్ అన్నారు. బుధవారం మందస లో సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసీదాస్ మాట్లాడుతూ సత్యం మాస్టార్ ఆశయ సాధనకు కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అర్పించడం అని అన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో జన్మించిన సత్యం మాస్టారు వ్యవసాయ శాఖ ఉద్యోగిగా మందస వచ్చారని, తర్వాత పలాస మండలం బొడ్డపాడు స్కూల్లో ఉపాధ్యాయునిగా చేరారని గుర్తు చేశారు. బొడ్డపాడులో పనిచేస్తున్న సమయంలో ఉద్దానం ప్రాంతంలో సాగుతున్న శ్రీకాకుళం గిరిజనోద్యమం వైపు వెళ్లారని, ఉద్యోగం కోల్పోవడంతోపాటు 1968 నుంచి 74 వరకూ ఆరేళ్లపాటు జైలులో నిర్బంధించబడ్డారని తెలిపారు. జైలు నుంచి విడుదలైన తర్వాత ఎమర్జెన్సీ కాలంలో 19 నెలలు మళ్లీ జైలులో ఆయనను పెట్టారని అన్నారు. జైలు నుంచి వచ్చిన తర్వాత సిపిఎంలో చేరారని, మందస ప్రాంతంలో పార్టీ, ట్రేడ్ యూనియన్ నిర్మాణానికి తన వంతు కృషి చేశారని కొనియాడారు.సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుగా, కార్యదర్శివర్గ సభ్యులుగా సోంపేటలో తనకున్న పరిచయాలతో మందస, బారువ, బూరగాం, మామిడిపల్లి ప్రాంతాల్లో జనాలను కూడగట్టి పార్టీ నిర్మాణానికి కృషి చేశారని, అసంఘటిత కార్మికులను కూడగట్టి హక్కులు కోసం, సమస్యలు పరిష్కారం కోసం పోరాడారన్నారు. చివరి వరకు నిరాడంబర జీవితాన్ని గడిపారని, నిరంతర అధ్యయనశీలి అని, విషయ పరిజ్ఞానం కలిగిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన భార్య సరోజిని అంతే ఓపిగ్గా ప్రతి విషయంలో ఆయనకు తోడుగా ఉండేవారని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, కె.మోహనరావు, మార్పు ట్రస్ట్ అధ్యక్షులు మట్ట ఖగేశ్వరారావు, సర్పంచ్ సి హెచ్ లక్ష్మణ రావు, వడ్డి గోపాలకృష్ణ, తెలుకుల గణేష్,ఎన్ షణ్ముఖ రావు,ఆర్ దిలీప్ కుమార్, టి లక్ష్మీనారాయణ, కె కేశవరావు, పి దేవేంద్ర, జీడి రైతుల సంఘం జిల్లా కన్వీనర్ టి అజయ్ కుమార్ లు పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎన్ గణపతి, అల్లు సత్యనారాయణ, భాస్కర రావు, గొరకల లింగరాజు, కెసూరయ్య, పి అప్పలస్వామి, అల్లాడ కృష్ణారావు,సింధిరి వల్లభ నారాయణ, యస్ జగ్గారావు,ప్రజా కళాకారులు కె హేమసూదన్, కె బాలాజీరావులు సత్యం మాస్టారు కి సంతాపం తెలుపుతూ రాసి పాడిన పాటలు ఆలపించారు.

కొత్తమ్మతల్లిని దర్శించుకున్న ఎస్పీ రాధిక

విశాలలాంధ్ర-కోటబొమ్మాళి : భక్తుల పాలిట కల్పవల్లిగా పేరొందిన కోటబొమ్మాళి కొత్తమ్మతల్లిని శ్రీకాకుళం ఎస్పీ జీ.ఆర్. రాధిక బుధవారం సాయంత్రం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమెకు ఆలయ సాంప్రదాయం ప్రకారం దేవాదయశాఖ ఆలయ కార్యనిర్వాహాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ, ఆలయట్రస్టు బోర్డు చైర్మన్ బోయిన మాధవిక్రిష్ణారావులు స్వాగతం పలకగా వేదపురోహితులు సుసరాపు గణపతిశర్మ, లక్ష్మీకాంతం శర్మలు పూర్ణకుంభంతో వేదమంత్రోచ్చారణల మధ్య ఆలయంలోనికి తీసుకువెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తర్వాత ఆలయ ముఖమండపంలో పురోహితులు ఆలయ సాంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించి ప్రసాదాన్ని ఇచ్చి కొత్తమ్మతల్లి విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా అలయ కమిటి సభ్యులు ఏర్పాటు చేసిన మహిళ కోలాటంను ఎస్పీ కొద్దిసమయం తిలకించారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జాతర భద్రతను అమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి డీఎస్పీ బాలచంద్రారెడ్డి, టెక్కలి సిఐ సూర్యచంద్రమౌళి, కోటబొమ్మాళి ఎస్ఐ షేక్ మహ్మద్‌అలీ, వైఎస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు, సర్పంచ్ కాళ్ళ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తమ్మతల్లిని దర్శించుకున్న ఇంటలిజన్స్ డీఎస్పీ రాంబాబు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి ఉత్సవాల్లో భాగంగా రెండవరోజు బుధవారం శ్రీకాకుళం ఇంటల్‌జన్సీ డీఎస్పీ రాంబాబు, టెక్కలి సబ్ కలెక్టర్ నురూల్ కుమార్ టెక్కలి సిఐ సూర్యచంద్రమౌళి, తహసీల్దార్ జామి ఈశ్వరమ్మలతో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనికి ఆలయ సాంప్రదాయం ప్రకారం దేవాదయశాఖ ఆలయ కార్యనిర్వాహణాదికారి వాకచర్ల రాధ్రాక్రిష్ణ, స్థానిక ఎస్ఐ షేక్‌మహ్మద్‌అలీతోస్వాగతం పలకగా వేదపురోహితులు సుసరాపు గణపతిశర్మ, లక్ష్మీకాంతం శర్మలు పూర్ణకుంభంతో వేదమంత్రోచ్చారణల మధ్య ఆలయంలోనికి తీసుకువెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తర్వాత ఆలయ ముఖమండపంలో పురోహితులు ఆలయ సాంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించి ప్రసాదాన్ని ఇచ్చి కొత్తమ్మతల్లి విశిష్టతను వివరించారు. అలాగే టెక్కలి నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జీ కణితి కిరణ్ పార్టీ నాయకులతో కలిసి కొత్తమ్మతల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి నియోజకవర్గ జనసేన నాయకులు అట్టాడ శ్రీధర్, ఇలపండ రమేష్ పాల్గొన్నారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్... ముఖ్యమంత్రి లక్ష్యం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యం అని మాజీ కేంద్రమంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, సంతబొమ్మాళి మండలం జెడ్పిటిసి పాల వసంతరెడ్డి అన్నారు. వై.యస్.ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా, బుధవారం సంతబొమ్మాళి మండలం మలగాం పంచాయతీ కారిపేట గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సంతబొమ్మాళి మండలం మత్యకార సంఘం అధ్యక్షుడు, మలగాం సర్పంచ్ సురాడ వెంకటేష్, ఆధ్వర్యంలో మాజీ కేంద్రమంత్రి, కిల్లి కృపారాణి, మండల జడ్పీటీసీ సభ్యులు పాల వసంతరెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించారు. వైద్యులు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి,, ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు అన్నిరకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించడం, ఉచితంగా మందులు పంపిణీ చేయడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లు బొంగు కొండయ్య, సురాడ రాజారావు, చింతడ జయ చిన్నారావు, బోరుభద్ర పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి, బుసకల లక్ష్మీ కాంతం లక్ష్మయ్య, సంతబొమ్మాళి మండలం యువనాయుకులు ముద్దపు ఆనంద్, అబ్బారెడ్డి, కలిపిల్లి ప్రకాష్, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటర్లు, అంగన్వాడీ సిబ్బంది కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరిలో దేశభక్తి పెంపొందాలి : ఎంపీపీ దాసు

విశాలాంధ్ర-సోంపేట : అన్నింటి కన్నా దేశభక్తిని ప్రతిఒక్కరు పెంపొందించుకోవాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు కోరారు. మేరా దేశ్ మేరా మట్టి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. మట్టితో కూడిన కలశాలను ప్రదర్శించారు. ప్రతి భారతీయుడు ఈ మట్టిని చూసి గర్వపడాలని అన్నారు. భారతీయుడుగా పుట్టినందుకు ఎంతో గర్విస్తూ జాతీయ భావాన్ని పెంపొందించుకుంటూ దేశ భక్తునిగా ఎదుగుతూ సమైఖ్య భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి.వెంకటరమణ, ఈఓపిఆర్‌డి వెంకటరావు, ఎపిఎం రమణమ్మ, ఎపిఓ ప్రమీల, స్థానిక ఈఓ వరప్రసాద్, మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యాలయ సిబ్బంది, వెలుగు సిఎఫ్‌లు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతులుగా ఉండాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మెళియాపుట్టి: ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతంగా ఉండాలన్న ధ్యేయంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆ దశగా ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలో గల భాణపురం సచివాలయం పరిధిలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యవంతంగా ఉండేలా చేసే కార్యక్రమానికి సంబంధించి ప్రజా ఆరోగ్యం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ఆరోగ్య సిబ్బంది వచ్చి ప్రజలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందిస్తారన్నారు. అంగన్వాడీలు ఏర్పాటుచేసిన పోషకాహార పదార్థాలను పరిశీలించారు. అంతకు ముందు అక్కడున్న మహిళలకు ఎంతవరకు అవగాహన ఉందో తెలుసుకునేందుకుతో ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఎవరని, తన పేరేంటని మహిళలను అడగడంతో వారు మీరు ఇక్కడ ఎమ్మెల్యే అని, మీపేరు రెడ్డిశాంతమ్మ అని మహిళలు తెలపడంతో ఎమ్మెల్యే రెడ్డిశాంతి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతితోపాటు పిఎసిఎస్ అధ్యక్షులు ఉర్లాన బాలరాజు, ఎంపీపీ ప్రతినిధి ఉదయ్ కుమార్, స్థానిక సర్పంచ్ పెద్దింటి చంద్రరావు, తోపాటుగా పలువురు సర్పంచులు, ప్రజా ప్రతినిధులు అధికారులు, వైద్య అధికారులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జనసేన నాయకులు మజ్జిగ పంపిణీ



విశాలాంధ్ర-కోటబొమ్మాళి: కొత్తమ్మతల్లి జాతర ఉత్సవాలల్లో భాగంగా అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు జనసేన పార్టీ మండల జనసేన నాయకులు పాగోటి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం మజ్జిక పంపిణీ చేశారు. జనసేనపార్టీ గౌరవ అతిదిగా రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తిప్పన దుర్యోదనరెడ్డి, పలాస నియోజకవర్గం నాయకులు మజ్జి బాస్కర్, టెక్కలి నియోజకవర్గ నాయకులు పల్లి కోటేశ్వర రావులు మజ్జిక పంపిణీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సంతోష్, పైడిశెట్టి షన్ముఖ, జనార్థన్, బాస్కర్, ప్రసాద్, చందు, వినోద్, పవన్, ఎల్. ప్రసాద్, లక్ష్మణ్, సందీప్,శ్రీను, రమేష్, సోమేష్, రవి, ఉదయ్, తదితర జనసైనికులు పాల్గొన్నారు. అనంతరం వీరంతా కొత్తమ్మతల్లి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అచ్చెన్నా! అబద్దాలు కట్టిపెట్టు

- నిజమేమిటో అందరికీ తెలుసు
- మాజీ డిప్యూటీ సీఎం దర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర-పోలాకి: టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఇకనైనా అబద్దాలు కట్టిపెడితే మంచిదని మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ హితవుపలికారు. బుధవారం ఉదయం ఆయన మండలం లో గల తలసముద్రం గ్రామం లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీకి 160 సీట్లు ఖాయం అంటూ అచ్చెన్న పెద్ద ఆశతోనే ఉన్నారని అవి గాలిలో మేడలని తేటతెల్లం కానుందన్నారు. అవినీతి కి పితామహుడు జగనే అంటూ ప్రేలాపనలు చేస్తున్న అచ్చెన్న చంద్రబాబు అవినీతిని కప్పిపుచ్చడానికే బురద జల్లుతున్నారన్నారు. రూ.45 వేల కోట్లు దోచేసిన వ్యక్తి జగన్ అంటూ ఎల్లోమీడియా ప్రచారానే చిలకపలుకులుగా చెబుతూ మాయ చేయాలని చూస్తున్న అచ్చెన్న తీరు అందరికీ అర్థమౌతోందన్నారు. చంద్రబాబు రిమాండ్ ఖైదీగా జైలు గోడల మధ్యన ఉంటే దానికి, ప్రభుత్వానికి సంబంధమేంటని ప్రశ్నించారు. చంద్రబాబును సీఐడీ అరెస్టు చేసిందని, ఈ కేసులో అంతకుముందే ఈడీ, జీఎస్టీ, ఆదాయపన్ను శాఖ విచారణ చేపట్టి అవినీతి జరిగిందని తేల్చిన తర్వాతే సీఐడీ తన విచారణను చేపట్టిందని గుర్తుచేశారు. ఆ క్రమంలో సీఐడీ చంద్రబాబును అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెడితే.. ఏసీబీ న్యాయస్థానం రిమాండ్ విధించిందని తెలిపారు. ఏ తప్పు చేయకపోయినా అక్రమంగా అరెస్ట్ చేశారు అంతూ చెబుతున్న అచ్చెన్నకు బాబు కేసులు ఏసీబీ కోర్టుల్లో, హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో ఉన్నాయని, అక్కడ విచారణ సాగుతోందని వివరించారు. అసలు ఏ ఆధారాలూ లేకుండా బాబుని జైలులో ఎందుకు ఉంచుతారని ప్రశ్నించారు. ఎన్ని చేస్తున్నా బెయిల్ రాకపోవడానికి కారణం వెనుక టీడీపీ నేతలు ఆలోచించాలని ఆయన సూచించారు. ఏ ఆధారాలు లేకుండా బాబుని జైలులో ఎందుకు ఉంచుతారని ప్రశ్నించారు. వాస్తవాలు అన్నీ ఇలా ఉంటే చంద్రబాబు మీద వైసీపీ కక్ష అంటూ అచ్చెన్న, మిగిలిన టీడీపీ నేతలు అర్థంపర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని కృష్ణదాస్ మండిపడ్డారు. పేదలకు మేలు చేసే ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమని, ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిన ఏకైక ప్రభుత్వం తమదని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ముద్దాడ బైరాగి నాయుడు,వైస్ ఎంపిపి కోట అప్పారావు కణతి కృష్ణరావు చింతాడ ఉమా స్థానిక ఎంపిటిసి భావన వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

రెండోరోజు ప్రశాంతంగా కొత్తమ్మతల్లి జాతర

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: జిల్లాలో ప్రసిద్ధి గాంచిన కోటబొమ్మాళి శ్రీకొత్తమ్మతల్లి ఉత్సవాలు రెండోరోజైన బుధవారం ప్రశాంతంగా జరిగాయి. జిల్లా నలుమూలలనుంచి భక్తులు తల్లిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఎక్కడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచుసుకోకుండా టెక్కలి సీఐ సూర్యచంద్రమౌళి, స్థానిక ఎస్ఐ షేక్ మహ్మద్‌ఆలీలు ఆధ్వర్యంలో ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన పోలీస్ కంట్రోల్ రూం నుంచి ఎప్పటికప్పుడు పరిస్థితి సమీక్షిస్తున్నారు. కోటబొమ్మాళికి చెందిన పలు సేవాసమితులు ఉచితంగా భక్తులకు మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నారు. కొత్తపల్లి పీహెచ్‌సి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. బ్రహ్మకుమారిలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆద్యాత్మిక శిభిరం పలువురుకు అకట్టుకున్నాయి. విజయనగరంకు చెందిన కోయి దాన్సులు, పగటివేశాలు ప్రేక్షకులకు ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణలు చూపర్లకు అకట్టుకుంటుంది. అలాగే

ఉలవల బస్తాల పోటీలలో విజేతలు వీరే

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: కొత్తమ్మతల్లి జాతర ఉత్సవాలు సందర్భంగా బుధవారం సాయంత్రం ఆలయ కమిటి సభ్యులు జిల్లా పరిషత్ బాలుర పాఠశాల మైదానంలో నిర్వహించిన ఉలవల బస్తాల పోటీలలో మండలం నిమ్మాడ గ్రామానికి చెందిన అవాల గోవిందరావుకు ప్రథమ బహుమతి, సంతబొమ్మాళి మండలంకు చెందిన ధనుంజయ ద్వితీయబహుమతి గెలుపొందారు. ఈ పోటీలకు న్యాయనిర్ణీతులుగా ఆలయ కార్యనిర్వాహాధికారి వాకచర్ల రాధాక్రిష్ణ, సర్పంచ్ కాళ్ళ సంజీవరావు, టీడీపీ సీనియర్ నాయకులు కల్లి నాగయ్యరెడ్డి, లక్ష్మణరెడ్డి, వైఎస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు, కల్లి విశ్వనాథం నిర్వహించారు.

రైతాంగాన్ని ఆదుకుంటాం.. రహదారి పనులు పూర్తి చేస్తాం : బొత్స హామీ

విశాలాంధ్ర-నందిగాం : శివారు ప్రాంతాలకు సాగునీరు అందించి రైతన్నను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని శ్రీకాకుళం జిల్లా ఇన్చార్జి మంత్రి బొత్స సత్యనారాయణ హామీ ఇచ్చారు. బుధవారం ఇచ్ఛాపురం వెళుతున్న ఇన్‌చార్జ్ మంత్రి బొత్స సత్యనారాయణ, రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డిలకు రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ ఆధ్వర్యంలో నందిగాం పార్టీ కార్యాలయం వద్ద నందిగామ మండలం ఎంపీపీ నలుపు శ్రీరామ్మూర్తి, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు సభ్యులు, వైఎస్ఆర్సిపి నాయకులు పెద్ద ఎత్తున చేరి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నందిగామ మండలంలో నెలకొన్న సమస్యలను కళింగ కార్పొరేషన్ చైర్మన్ ప్రజాప్రతినిధులు బొత్స సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లారు. భూములకు సాగునీరు రాకపోవడంతో సుమారు 5000 ఎకరాల్లో పంట ఎండిపోతుందని తక్షణమే నీరు అందించే చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై అధికారులతో సమీక్షించి నీటి విడుదలకు తక్షణమే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అందుకే మండలంలోని ఆరు రహదారులు పనులు విశ్వసముద్రం కాంట్రాక్టర్ చేపట్టడం లేదని తక్షణమే రోడ్డు పనులు జరిగేలా చూడాలని, ప్రజాప్రతినిధులు కోరగా వెంటనే స్పందించిన బొత్స సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి తక్షణమే పనులు ప్రారంభించాలని సూచించారు. పెద్ద తామరపల్లి ఎస్సీలకు గతంలో ఇచ్చిన డి.పట్టాల పునరుద్ధరించాలని ఇంకా మండలంలోని పలు సమస్యలను బొత్స దృష్టి తీసుకెళ్లగా వీటిన్నిటిని త్వరలోనే పరిష్కరిస్తామని బొత్స హామీ ఇచ్చారు.

కుల ధృవీకరణ పత్రాల కోసం వినతి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : తమిళనాడులో తమ కులానికి చెందిన కుటుంభాలు మూడు తరాల క్రితం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వలస వచ్చి జీవనం సాగిస్తున్నామని, నేటికీ తమ కులానికి రాష్ట్రంలో గుర్తింపులేకపోయిందని పరిమర్‌కల్లార్ కులస్థులు ఎమ్పీ కింజరాపు రామ్మోహన్ నాయుడుకు వివరించారు. ఎమ్పీ క్యాంప్ కార్యాలయంలో అతన్ని కలుసుకుని వినతి పత్రాన్ని లక్ష్మణ్‌రవి ఆధ్వర్యంలో సమర్పించారు. రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ఉన్న తమ కులస్థులకు ఓటు హక్కు కల్పించినా, కుల ధృవీకరణ పత్రాల జారీలో వివక్షత ఎదురవుతోందని తెలిపారు. కుల ధృవీకరణ పత్రాలు లేక తమ పిల్లలకు సరైన చదువులు దక్కటం లేదని, ఉద్యోగాల కోసం దరఖాస్తులు చేయలేకపోతున్నామని, సంక్షేమ పథకాలు అందుకోలేక పోతున్నామని తెలిపారు. తమ కులానికి సంబంధించిన అంశంలో కల్గజేసుకుని అధికారుల ద్వారా తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఎమ్పీ సానుకూలంగా స్పందించి తన వంతు కృషి చేస్తానని అన్నారని చంద్రన్ రామ్‌కుమార్, రామదేవర నాగరాజు, చంద్రన్ ప్రభు తదితరులు తెలిపారు.

మృతుల కుటుంబాలను మామిడి శ్రీకాంత్ పరామర్శ

విశాలాంధ్ర-ఎల్ఎన్‌పేట : మండలంలోని లక్ష్మీనర్సుపేట గ్రామానికి చెందిన కైలాష్ పండా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ బుధవారం పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన గ్రామ వాలంటీరు బోసి దుర్గారావు తల్లి బోసి లక్షమమ్మ ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి తన ప్రగాడ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి కిలారి త్రినాధులు, బి.ఆనంద్, గేదెల శ్రీనువాసరావు, బుక్క చంద్రరరావు, పండా శ్రీను,గేదెల విశ్వేశ్వరరావు, పైల తవిటినాయుడు, కళింగపట్నం రాంబాబు, గొల్లపల్లి రమణయ్య, ఎస్.పున్నయ్య, డి.నవీన్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యమే జగనన్న సూరక్ష లక్ష్యం : జడ్పీటీసీ 'కాంతారావు

విశాలాంధ్ర-పొందూరు: ఆంధ్ర రాష్ట్ర ప్రజలు అష్టఐశ్వర్యలతో పాటు ఆయురారోగ్యా సుఖ సంతోషాలుతో ఉండాలన్నదే జగనన్న సురక్యా లక్ష్యమని జడ్పీటీసీ లోలుగు కాంతారావు అన్నారు. మండలం లోలుగు గ్రామంలో బుధవారం ఆరోగ్య సూరక్ష శిబిరాన్ని ప్రారంభించారు. బడుగు బలహీన వర్గాలు ఆశించిన ఆశయం నెరవేర్చదాశగా పేదల అభివృద్ధి పథకాలు ప్రగతి బాటలో నడిపిస్తున్నారని అయన అన్నారు. వందలాది రోగులకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. అవసరమైన రోగులకు రక్త నమోనాలును సేకరించి ఉచితంగా మందులు అందించారు. ఈకార్యక్రమంలోఎం పిపి ప్రతినిధి కిల్లీ నాగేశ్వరరావు,పి ఏ సి ఎస్ అధ్యక్షులు కొంచాడ రమణ మూర్తి, వందాన సూరపునాయుడు, రాష్ట్ర కుమ్మరి కార్పొరేషన్ డైరెక్టర్ వీరస్వామి, పలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షతో ఆరోగ్యవంతమైన సమాజం : తిలక్

విశాలాంధ్ర-నందిగాం : నందిగామ మండలం కవిటి అగ్రహారం గ్రామంలో సర్పంచ్ బొమ్మాలి గున్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, ఎంపీపీ నడుపూరు శ్రీరామ్ మూర్తితో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ఇంటింటికి వైద్య సేవలు అందించి ఆరోగ్యవంతమైన గ్రామాలు తయారు చేయాలని ధ్యేయంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వైద్య సేవలు అందజేస్తున్నారని ప్రజలంతా శిబిరాలను వినియోగించికోవాలని కోరారు. సందర్భంగా వైద్య శిబిరం ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను డ్వాక్రా వస్తు ప్రదర్శనను తిలక్, ఎంపీపీ శ్రీరామ్ మూర్తి పరిశీలించారు. వృద్ధులకు విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ చేశారు. రోగులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పద్మావతి, ఈవోపీఆర్డి రాజారావు, వైద్య అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, వైయస్సార్సీపి నాయకులు, వైద్యశాఖ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, పంచాయతీ సెక్రెటరీ, వాలంటీర్లు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-పలాస: బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలని, చట్టరీత్యా బాల్య వివాహాలు నేరమని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. బుధవారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి మున్సిపాలిటీ మెప్మా ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై, ప్రపంచ చేతుల పరిశుభ్ర దినోత్సవంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ బాల్య వివాహాల చేయడం వలన ఆడ పిల్లల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మున్సిపాలిటీని పరిశుభ్రంగా ఉండే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, కోఆప్షన్ సభ్యులు రోణంకి శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు బల్ల శ్రీను, బోనెల రాము, మార్పు యుగంధర్, త్యాడి, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ మోహనరావులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం చినబాడాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు బుధవారం పాఠశాల ఆవరణలో కలుసుకొని తమ గతాన్ని నెమర వేసుకున్నారు. ఒకరినొకరు అలింగనం చేసుకొని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. 34 సంవత్సరాలు తరువాత వారు చదువుకున్న పాఠశాల ఆవరణలో ఒకే వేదికపై అపూర్వ కలయిక గతాన్ని గుర్తు చేసింది. పాఠశాల ఆవరణలో తిరిగాడిన ఆనంద క్షణాలను పంచుకున్నారు. విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయులతో ఆనందంగా గడిపారు. తమతో చదువుకున్న మిత్రులు 108 మంది విద్యార్థుల్లో డాక్టర్లు, ఇంజనీర్లు, త్రివిధ దళాల్లో సైనికులుగా, ఉపాధ్యాయులుగా పని చేస్తుండగా మరి కొంతమంది స్వయం ఉపాధి, వ్యవసాయ రంగాల్లో స్థిరపడ్డారని ఉపాధ్యాయుడు ఎల్.వి.చలం తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు సాంబమూర్తి, భగవాన్‌లను ఘనంగా సన్మానించారు. దివంగతలైన ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులకు నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో కవిటి హరి, కచ్చ హరి, కంచరాన ఉమామహేశ్వరరావు, అజయ్, తమ్మినేని తిరుపతిరావు, కన్యాకుమారి, తిరుపతమ్మ, రమణమ్మ, భారతి, బాడ నటరాజ్‌తో పాటు ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయులు డి.క్రిష్ణమూర్తి, ఉపాధ్యాయులు జగన్నాయకులు, మూర్తి, రంగాచారి, కౌన్సిలర్ ప్రతినిధి దువ్వాడ రమణలు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రగతి రథ సారధిగా జగనన్నకే సాధ్యం - స్పీకర్ తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-పొందూరు : రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుండి నడిపించే ప్రగతి రథ సారధిగా నిలవడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే సాధ్యమని ఆముదాలవలస నియోజకవర్గం శాసన సభ్యులు మరియు ఏపీ శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు.అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా జనరంజక పాలన సాగిస్తున్న తీరును విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన కోరారు. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు నవంబర్ 1 నుండి 10వ తేదీ వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్నారు. ఇందుకోసం ప్రతి నియోజకవర్గంలో మండలాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఆముదాలవలస నియోజకవర్గంలో పొందూరు మండలానికి సంబంధించి బుధవారం కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. సభాపతి తమ్మినేని సీతారాం ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మళ్లీ జగనే ఎందుకు సీఎం కావాలో ప్రజలకు చెప్పటమే కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.ఇదే కార్యక్రమాన్ని పార్టీ క్యాడర్ కూడా గ్రామాల్లో శ్రీకారం చుట్టాలని పిలుపునిచ్చారు.ప్రజలకు మరింత మంచి చేయడానికి మళ్లీ జగన్ రావాలన్నారు.నవంబర్ 1 నుంచి డిసెంబర్ 10వరకూ వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరగనుందన్నారు. ప్రతి గ్రామంలోనూ కార్యక్రమాన్ని విజయవంతం చేసే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. వైఎస్సార్సీపీ తప్ప,ప్రజలకిచ్చిన మాటను నిలబెట్టుకున్న పార్టీ దేశంలోనే లేదని,జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క కుటుంబం కూడా వ్యాధుల బారిన పడకూడదని, వ్యాధి సోకిన వారికి తగిన చికిత్స అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష పథకం తీసుకువచ్చారని తెలిపారు. వేల సంఖ్యలో ఇంటి ఇల్లాలి పేరుతో ఇల్లు పట్టాలు ఇవ్వడం జరిగిందనారు.వీటిలో నిర్మాణం జరుగుతున్నాయన్నారు. ఇందులో 80 శాతం పైగా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలకు ఇచ్చామన్నారు.విద్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు.పేదరికంలో ఉన్నవారు ఉన్నత స్థానానికి వచ్చేలా చర్యలు తీసుకున్నారన్నారు.మహిళా సాధికారతకు కృషి చేస్తూనే,నామినేటెడ్ పదవుల్లో 50 శాతానికి పైగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు ఇచ్చిన ఘనత వైసీపీ సర్కార్ దే అన్నారు.స్థానిక సంస్థల నుంచి కేబినెట్ వరకూ సామాజిక న్యాయం స్పష్టంగా కనిపించిందన్నారు.ఇచ్చిన ప్రతీ హామీ అమలు జరిపి మాట తప్పని వ్యక్తిగా నిరూపించుకున్న ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి దే అన్నారు.సామాజిక వర్గాలకు, ప్రాంతాలకు సమన్యాయం జరిగేలా డీబీటీ ద్వారా ఆర్థిక లబ్ది చేకూర్చడం జరిగిందన్నారు.

దేశవ్యాప్తంగా జగన్మోహన్ రెడ్డి పరిపాలన విధానాన్ని మోడల్ గా తీసుకుంటున్నారన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో 2024 లో జరిగే సాధారణ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా అధిష్టించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, ఎంపీపీ ప్రతినిధి కిల్లి నాగేశ్వరరావు, జెడ్పీటీసీ లోలుగు కాంతారావు, పిఎసిఎస్ అద్యక్షులు కొంచాడ రమణమూర్తి, మండల పట్టణ పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్, గాడు నాగరాజు, వైస్ ఎంపీపీ వండాన వెంకట్రావు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు బాడాన సునీల్, రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి బండారు జై ప్రతాఫ్ కుమార్, మండల సచివాలయాల కోఆర్డినేటర్ బడాన కృష్ణ, తదితర వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు, కార్యకర్తలు, సచివాలయాల కన్వీనర్, గృసారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

శ్రీముఖలింగేశ్వరుని దర్శించిన మీడియా అకాడమీ చైర్మన్

విశాలాంధ్ర-జలుమూరు : దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రముఖ శైవక్షేత్రం శ్రీముఖలింగం లోని శ్రీముఖలింగేశ్వర స్వామిని బుధవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సిఆర్ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు సతీసమేతంగా దర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి దేవాదాయ శాఖ సంప్రదాయం ప్రకారం ఘనంగా స్వాగతం పలికారు. పూజల అనంతరం ఆలయ ముఖ మండపంలో స్థల మహత్యం, ఆలయ నిర్మాణ గాథలను వివరించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

జోనంకిలో ఆరోగ్య సురక్ష వైద్య

విశాలాంధ్ర-జలుమూరు : మండలం జోనంకి సచివాలయ పరిధిలోని గంగాధరపేటలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. రోగులు అవుట్ పేషెంట్ (ఓపీ) రిజిస్ట్రేషన్, ప్రాథమిక వైద్య పరీక్షల కౌంటర్, స్పెషలిస్టు డాక్టర్ల కౌంటర్ ప్రయోగశాల కౌంటర్లను ఏర్పాటు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన అన్నిరకాల మందులను ప్రత్యేక ఫార్మసీ కౌంటర్లో రోగులకు అందుబాటులో ఉంచామని ఫార్మసిస్ట్ అల్లు చినబాబు తెలిపారు.

మాతృమూర్తి యువజన సంఘ సభ్యులు ఉధారత

విశాలాంధ్ర-కవిటి: మండలం లోని కుసుంపురం గ్రామానికి చెందిన మాతృమూర్తి యువజన సంఘ సభ్యులు చిన్న బల్లిపుట్టుగ గ్రామానికి చెందిన ముల్లంగి ఢిల్లీ సుజాతల కుమారుడు ముల్లంగి నరేంద్ర(12) అబ్బాయి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడని తెలుసుకొని వైద్యం కోసం 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి తమ ఉధారతను చాటుకున్నారు. ఈ మేరకు బుధవారం ముల్లంగి నరేంద్ర కు మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం వెళ్లాలని, డాక్టర్లు సూచించడంతో నరేంద్ర కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రం అని సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న మాతృమూర్తి యువజన సేవా సంఘం సభ్యులు మందులు ఖర్చుల నిమిత్తం 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాతృ మూర్తి యువజన సంఘ సభ్యులు నాగు, సురేష్, ఆశిష్, భాస్కర్, చలపతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కూష్మాండకు పూజలు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : స్థానిక శ్రీ స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో వైభవంగా నిర్వహిస్తున్న దసరా ఉత్సవాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటున్నారు. నవరాత్రుల్లో నాల్గవ రోజు బుధవారం అమ్మవారు కూష్మాండ అవతారంలో ఘనంగా పూజలందుకున్నారు. వేకువ ఝామున అర్చకులు నర్సింహమూర్తి ఆచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు. అనంతరం దివ్యాలంకరణ జరిపి సింధూర మర్ధనం, నవరాత్రి పూజలను సన్యాసిపాఢి ఆధ్వర్యంలో అభిమన్యు మహాపాత్రో కుటుంభీకులు పూజలు జరిపించారు. దేవి నామ పారాయణం, పూజల అనంతరం చేపట్టిన అన్న ప్రసాద వితరణకు వేలాదిగా భక్తులు హాజరై ప్రసాదాన్ని స్వీకరించారు. రత్తకన్నలో ఏర్పాటు చేసిన శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి సమేత శ్రీ దుర్గాదేవి మండపం వద్ద ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు.

వైసీపీ అరాచక పాలనను సాగనంపాలి

ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్

విశాలాంధ్ర-కవిటీ : ప్రతీ పక్షాలు, ప్రశ్నించే వారి గొంతు నొక్కడమే పనిగా పెట్టుకున్న వైసీపీ బాధితుల మీదనే తిరిగి కేసులు పెడుతూ మానసికంగా, ఆర్థికంగా టీడీపీ కార్యకర్తలకు వేధిస్తున్నారని ఈ ప్రభుత్వానికి సాగణంపితేనే రాష్ట్రం లో ప్రజా స్వామ్యం అమలు అవుతుందని ఇచ్చాపురం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బెందాలం అశోక్ అన్నారు. ఈ మేరకు బుధ వారం కవిటీ మండలం జగతి పంచాయతీలోని చిన్నకర్రివానిపాలెం గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బెందాలం అశోక్ మాట్లాడుతూ రాష్ట్రం వైసీపీ పాలకులు అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలు టీడీపీ శ్రేణులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు నాయుడు అరెస్టు అక్రమంగా చేసి వైసీపీ నాయకులు సునకానంధం పొందుతున్నారని, తప్పుడు కేసులు పెట్టీ ప్రతిపక్షం లేకుండా చెయ్యాలని వైసీపీ ప్రభుత్వం చేస్తున్న చర్యలు ప్రజలు గమనిస్తున్నారని ప్రజలు ఈఎన్నికల్లో వైసీపీకి బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసి సభ్యులు పొందల కృష్ణారావు, బెందాళం రమేష్, బీమా రౌల్లో, భావన నారాయణ మూర్తి,భావన సీతారామమూర్తి నాయుడు,తమరాల హరినాథ్, ప్రగడ మునిబాబు,బి తిరుమల,కర్రీ లచ్చుయ్య, భావన కామేష్,గంతి ప్రసాద్,బార్ల చిన్నబాబు, ఎర్రబాసు ప్రధాన్, తెదేపా నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.